> ప్రాచీన వైద్యం ఆయుర్వేదం. అలాంటి ఆయుర్వేద వైద్యానికి రానురాను ప్రాముఖ్యత తగ్గిపోతోంది. ఆయుర్వేద, యునానీ, హోమియో వైద్యం రోగం నయం కావడానికి కొద్ది కాలం సమయం తీసుకుంటాయి. అంతసమయం వేచి ఉండడం కష్టంగా భావిస్తున్న నేటితరం ప్రజలు అల్లోపతి వైద్యానికి మొగ్గు చూపుతున్నారు. దీంతో ఈ మూడు రకాల వైద్యానికి ఆదరణ తగ్గిపోతోంది. ప్రభుత్వం ఈ మూడు రకాల ఆసుపత్రులు ఏర్పాటు చేసినా సరిపడా సిబ్బంది, సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆయుష్ వైద్యం అపశయ్యపై కునారిల్లుతోంది. జిల్లాలో ఆయుష్ ఆసుపత్రుల పరిస్థితిపై ప్రత్యేక కథనం.

అంపశయ్యపై ఆయుష్



బెజ్జూరులోని ఆయుర్వేద వైద్యశాల

- రోగులకు సేవలు నామమాత్రమే
- ఆసుపత్రుల్లో వేధిస్తున్న వైద్యుల కొరత
- పూర్తిస్థాయిలో సరఫరా కాని మందులు
- ప్రారంభం కాని యోగా కేంద్రాలు

బెజ్జూరు, అక్టోబరు 5: దశాబ్దాలుగా గ్రామీణప్రాంతాల్లో ఎంతోమంది రోగులు ఆయుర్వేద వైద్యాన్ని నమ్ముకొని వివిధ రకాల వ్యాధులకు వైద్యం తీసుకొని నయం అయ్యేవారు. రానురాను మారుతున్న కాలానికనుగుణంగా ఎన్నోమార్పులు వచ్చాయి. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఆయుర్వేద వైద్యానికి సరైన ప్రోత్సాహం అందడం లేదు. దీంతో వాటి సేవలు ప్రజలకు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సర్కారు ప్రాధాన్యం కల్పించకుంటే మరికొన్ని రోజులకు పూర్తిగా కనుమరుగయ్యే ఆస్కారం ఉంది. జిల్లాలో 15మండలా లుండగా 10ఆయుర్వేద ఆసుపత్రులు ఉన్నాయి. వీటికి కనీసం రోజుకు ఒక్కో ఆసుపత్రిలో 100కుపైగా రోగులువచ్చి వైద్యపరీక్షలు చేయించుకొని మందులు వాడుతుంటారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు, ఒళ్లు నొప్పులకు మందులు అందిస్తారు. కానీ ఆసుపత్రుల్లో వైద్యులు పూర్తిస్థాయి లో లేక వైద్యసేవలు అందడం లేదు.

● నిరుపయోగంగా యోగా కేంద్రాలు..

జిల్లాలో ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆయుష్ ఆసుపత్రులను హెల్త్ వెల్‌నెస్ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లాలో 9కేంద్రాలకు యోగా కేంద్రాలు మంజూరు చేసింది. ఒక్కోకేంద్రానికి రూ.6లక్షల చొప్పున నిధులను కేటాయించారు. వీటితో షెడ్లను హడావిడిగా నిర్మించారు. కానీ నేటివరకు యోగా శిక్షకులను ఏర్పాటు చేయ లేదు. అన్నికేంద్రాలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నా నేటికి ప్రారంభమే కాలేదు. ఇటీవల శిక్షకులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు ఒక్కో కేంద్రానికి ఒక్కరా లేక ఇద్దరా అనేది ఇంకా స్పష్టం చేయలేదు. దీంతో ఆయామండలాల్లో లక్షల వ్యయంతో నిర్మిం చిన యోగాకేంద్రాలు నిరుప యోగంగా మారాయి. వీటిద్వారా గ్రామీణ ప్రాంతప్రజలకు యోగాపై పట్టు పెరిగే అవకాశం ఉండేది. ఇప్పటికే ప్రస్తు తం ఉన్న కాలంలో యోగాపై అసలైన అవగాహన లేక ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా, యోగాద్వారా ఆ సమస్యలకు చెక్ పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● వైద్యుల కొరత..

జిల్లాలో హోమియో, యునాని, ఆయుర్వేద ఆసుపత్రులు కలిపి మొత్తం 10ఉన్నాయి. ఇందులో 2హోమియో, 2యునాని, 6ఆయుర్వేద ఆసుపత్రులు ఉన్నాయి. మొత్తం 10మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే రెగ్యులర్ వైద్యులు ఉన్నారు. ఇందులో ముగ్గురు రెగ్యులర్ కాగా మరో ముగ్గురు ఎన్ఆర్‌హెచ్‌ం కింద ఉన్నారు. ఆరుగురు డాక్టర్లలో ఒక్కరు సెలవుపై ఉండగా మరొకరు డిప్యూటేషన్‌లో ఉన్నారు. దీంతో కేవలం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో గ్రామాల్లో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. జిల్లాలోని ఆయా ఆసుపత్రులకు పూర్తిస్థాయిలో మందులు సరఫరా కూడా కావడం లేదని తెలుస్తోంది. వైద్యశాలల్లో వైద్యులు లేక ఉన్న సిబ్బందే మందులు ఇస్తున్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి


నివాళులు అర్పిస్తున్న కలెక్టర్,ఎస్పీ,అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, అక్టోబరు 5: మహనీయుల ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దాసరివేణు, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల సేవలు కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మాజీఎంపీ గడ్డం వెంకటస్వామి ఏడుసార్లు ఎంపీగా గెలవడం ప్రజల్లో ఆయనకున్న ఆదరణను తెలియజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖాధికారి రమాదేవి, డీఆర్డీవో రామకృష్ణ, పాల్గొన్నారు.

జిల్లా పోలీసుకార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐలు రాణాప్రతాప్, పెద్దయ్య, అంజన్న, మార్కండేయ, హరినాథ్, కేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్నీచర్ తయారీదారుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

కాగజ్‌నగర్, అక్టోబరు 5: నియోజకవర్గంలోని ఫర్నీచర్ తయారీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు అధికారికి వివిధ సమస్యలను పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ చింతగూడ, కోయవాగులో ఫర్నీచర్ తయారీదారులు 500 మంది వరకు ఉన్నట్టు తెలిపారు. కట్టె దిగుమతి విషయంలో అటవీశాఖ అధికారులు తరుచూ వేధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిర్పూరు నియోజకవర్గఇన్‌చార్జీ లెండుగురే శ్యాంరావు, నక్క మనోహర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక


ఎంపికైన చైతన్య, అజయ్

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 5: తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకుచెందిన విద్యార్థులు దుర్గం చైతన్య, కంబాల అజయ్ జాతీయస్థాయి జూనియర్ స్టాఫ్‌బాల్‌పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సి పాల్ అబ్దుల్‌రహీం తెలిపారు. వీరు ఈనెల6నుంచి 10వరకు నంద్యాలలో జరిగేపోటీల్లో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను పీడీ శంకర్, పీఈటీయాదగిరి, కిరణ్‌కుమార్, సునీల్ అభినందించారు.

గోల్డ్ మెడల్ సాధించిన ఉమ్మడి జిల్లా విద్యార్థినులు


సాధించిన బహుమతితో జిల్లా జట్టు క్రీడాకారులు

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 5: మూడు రోజులుగా నారాయణ్ పేట జిల్లా కోస్గిలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు మొదటి స్థానం కైవసం చేసుకుని గోల్డ్‌మెడల్ సాధించారు. ఫైనల్‌లో కరీంనగర్ జట్టుతో తలపడి మొదటిస్థానం కైవసంచేసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థినులు సత్యభామ, నందిని, అంజలి, కవిత, శిరీష, అనుష, జ్యోతిని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సాంబశివ రావు, ఫణిరాజ అభినందించారు. అలాగే కోచ్ రాకేష్,సాయి, విశాల్‌ను అసోసియేషన్ జిల్లాఅధ్యక్షుడు శ్యాంసుందర్, ప్రధానకార్యదర్శి రమేష్, రఘునాథ్‌రెడ్డి, క్రీడాధి కారిణి మీనారెడ్డి, కోచ్ అరవింద్ అభినందించారు.

కూలీలు లేకుండానే సామాజిక తనిఖీ ప్రజావేదిక

దహెగాం, అక్టోబరు 5: ఉపాధిహామీపథకానికి సంబంధించిన కూలీలు లేకుండానే శనివారం ప్రజావేదిక మండలకేంద్రంలోని రైతువేదికలో నిర్వహించారు. కేవలం ఈజీఎస్ టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక ప్రజావేదిక తనిఖీ బృందాల సభ్యులు, అధికారులతోనే ప్రజావేదిక నిర్వహించారు. 01ఏప్రిల్ 2023నుంచి 31మార్చి 2024 వరకు రూ.9,43,87,027తో పనులు చేపట్టినట్లు సామాజిక తనిఖీబృందాలు వెల్లడించాయి. రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రూ.45వేల జరిమానా విధించినట్లు డీఆర్డీవో దత్తారాం తెలిపారు. అలాగే 18మందికి షోకాజు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ దత్తారాం, అంబుడ్స్‌మెన్ సాయిశ్రీ, కృష్ణమూర్తి, రమేష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఏపీవో కల్పన, తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ, భద్రతపై అవగాహన

ఆసిఫాబాద్ రూరల్: బాలికలసంరక్షణ, భద్రతవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులు, పోషకులతో జిల్లా బాలలసంరక్షణ విభాగం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బూర్గుడలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీవో మహేష్ మాట్లాడుతూ ఏదైనా ఆపదవస్తే వెంటనే 100, 1098లాంటి టోల్ ఫ్రీనెంబర్లకు సంప్రదించి సహాయం పొందాలన్నారు.

కుమరం సూరు వర్ధంతి కమిటీ

కెరమెరి: ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన కుంరం సూరు వర్ధంతి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మడావి రాజు, కన్వీనర్‌గా కుంరం మారుతి, గౌరవ అధ్యక్షుడిగా కుంరం పాడు, కుంరం సూరు మనుమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ఆసిఫాబాద్: హక్కులకోసం ఐక్యంగాఉద్యమించాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు జయరాం అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సంఘభవనంలో సంఘసభ్యులు, యువతతోకలిసి ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలజారీ, వర్తింపుపై సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జాబితాలోలేని తమకు ఈడబ్ల్యూఎస్ పత్రాలు జారీచేయడంలో అలసత్వం సరికాదన్నారు.

సిర్పూర్(టి): ఓబీసీసర్టిఫికెట్ లేనందున ఈడబ్ల్యూసీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఆరెకులస్థులు శనివారం వినతిపత్రం అందజేశారు.

8నుంచి జిల్లాస్థాయి కబడ్డీపోటీలు

వాంకిడి: విజయదశమి, బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఈనెల8నుంచి మండలకేంద్రంలో జిల్లాస్థాయి కబడ్డీపోటీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీయూత్ అధ్యక్షుడు ప్రశాంత్‌తెలిపారు. క్రీడాకారులు9705749712నంబరును సంప్రదించాలన్నారు.

కళాశాలలో బతుకమ్మ సంబరాలు

ఆసిఫాబాద్, అక్టోబరు 5: పట్టణంలోని శ్రీచైతన్యజూనియర్, డిగ్రీకళాశాలలో శనివారం విద్యార్థులు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోని దుర్గమాతమండపాలవద్ద శనివారం ప్రత్యేకపూజలు, అన్నదానకార్యక్రమాలు చేపట్టారు. బాపునగర్‌లోని శారదదేవిమండపంలో కాంగ్రెస్‌నాయకుడు శ్యాంనాయక్, బాలేశ్వర్‌గౌడ్, చిన్నమల్లన్న, ప్రముఖులుహాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.

కాగజ్‌నగర్/రెబ్బెన: దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం కాగజ్‌నగర్‌లో అన్నపూర్ణదేవి అవతారంలో, రెబ్బెనలో శాకాంబరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు పూజలుచేశారు. అన్నదానం నిర్వహించారు.

దేవీ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

కాగజ్‌నగర్: నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ రూర్ పోలీస్ స్టేషన్‌లో దుర్గామాత మండపాల నిర్వహకులతో ఆయన మాట్లాడారు. మండలిల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలన్నారు.

విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోనికేస్లాపూర్ వీరాంజనేయ ఆలయ ప్రాంగణంలో ఈనెల12న నిర్వహించే విజయదశమి ఉత్సవాలను విజయవంతంచేయాలని ఆలయకమిటీఅధ్యక్షకార్యదర్శులు వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న పేర్కొన్నారు.విజయదశమి రోజునఉదయంనుంచి సాయంత్రం వరకు ప్రత్యేకపూజలు, సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

బౌద్ధులకు ప్రత్యేక పర్సనల్ లా అవసరం

ఆసిఫాబాద్: భారత బౌద్ధులకు ప్రత్యేక పర్సనల్ లా అవసరముందని దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని బుద్ధిస్టు పర్సనల్ లా రాష్ట్ర అధ్యక్షుడు మధు బహుల్కర్ అన్నారు. శనివారం పట్టణంలోని లుంబిని దీక్షభూమిలో నిర్వహించిన బౌద్ధమహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడిజిల్లాలోని అంబేద్కర్, బౌద్ధసంఘాలు ఏకమై రాజ్యాంగంపై జరుగుతున్నదాడులను అరికట్టేందుకుచర్యలు తీసుకోవాలన్నారు.

మినీ స్టేడియం వద్ద భారీ కొండచిలువ

కౌటాల: మండలంలోని మినీస్టేడియంవద్ద శనివారం భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది. మినీస్టేడియం అనుకుని అటవీప్రాంతం ఉండడంతో ఆప్రాంతం ఉంచే కొండచిలువ వచ్చినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక యువకుడు ఉమాపతి పొదళ్లలో నుంచి బయటకు తీసి అటవీ ప్రాంతంలో వదిలివేశాడు.

20న ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు

రెబ్బెన: ఆర్యవైశ్యసంఘం జిల్లాకార్యవర్గాన్ని ఈనెల20న ఎన్నుకుంటామని సంఘం జిల్లాఅధ్యక్షుడు చక్రపాణి, ప్రధానకార్యదర్శి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈఎన్నికలను కాగజ్‌నగర్‌పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహిస్తామన్నారు. 8ననామినేషన్లు, 10ననామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 20ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

ఫ్యామిలీకార్డు పైలెట్ సర్వే నివేదిక స్పష్టంగా ఉండాలి

● ప్రత్యేకాధికారి, రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఇల్లంబర్తి


కలెక్టర్, అదనపుకలెక్టర్‌తో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఇల్లంబర్తి

ఆసిఫాబాద్, అక్టోబరు 5: ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్‌కార్డు పైలెట్ ప్రాజెక్టుసర్వే నివేదికను స్పష్టంగా రూపొందించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వే ప్రత్యేకాధికారి, రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ కె ఇలంబర్తి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేష్‌రావుతోకలిసి సర్వే నిర్వహణపై ఆర్డీవో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీవో బృందాలసభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు సర్వే నివేదికలో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా ఉండాలని తెలిపారు. సర్వే పూర్తైన తరువాత ఈనెల9లోగా వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. బృందసభ్యులకు అందించిన జాబితా ప్రకారం పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారిపేర్లు తొలగించి నూతనంగా వచ్చిన వారిపేర్లను నమోదుచేయాలన్నారు. ఉమ్మడికుటుంబంలో పెళ్లిఅయి అత్తారింటికి వెళ్లిపోయిన వారిపేర్లను తొలగించాలన్నారు. అదే విధంగా నూతనంగా వచ్చిన వారుంటే వారి పేర్లను నమోదుచేయాలన్నారు.

అటవీ అభివృద్ధి సంస్థ పురోగతికి పటిష్ట చర్యలు

● ఎఫ్‌డీసీ చైర్మన్ వీరయ్య


డివిజన్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వీరయ్య

కాగజ్‌నగర్, అక్టోబరు 5: అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ)పురోగతికి పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) చైర్మన్ వీరయ్య తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ బస్టాండు సమీపంలో నిర్మించిన డివిజన్ కార్యాలయ భవనసముదాయాన్ని ఎమ్మెల్యే హరీష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటవీ అభివృద్ధి సంస్థను మరింత విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ అటవీ అభివృద్ధితోనే మనుగడ ఉందన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఏకోటూరిజం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఉద్యోగాల భర్తీ విషయంపై కూడా సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం కార్యాలయ భవన సముదాయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సింగరేణికి కాకా చేసిన సేవలు చిరస్మరణీయం


శ్రీరాంపూర్‌లో నివాళులు అర్పిస్తున్న ఇన్‌చార్జి జీఎం

మందమర్రి టౌన్, అక్టోబరు 5: సింగరేణికి, కార్మికులకు మాజీకేంద్రమంత్రి కాకా చేసిన సేవలు చిరస్మరణీయమని జీఎం దేవేందర్ అన్నారు. శనివారం కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా జీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పీఎం శ్యాంసుందర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ట్రేడ్‌యూనియన్ నాయకుడిగా, ఏడుసార్లు ఎంపీగా, కేంద్రంలో, రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి కొమురయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో పీవో శ్రీనివాస్ చేతుల మీదుగా కాకా జయంతిని నిర్వహించారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఎం శ్రీనివాస్ గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఎస్‌వోటు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ భీంరావు, పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ మహాసభల్లో కార్మిక సంక్షేమానికి తీర్మానాలు


జనక్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న కార్మికులు

మందమర్రి టౌన్, అక్టోబరు 5 : సింగరేణి కార్మికులకు మెరుగైన లాభాల వాటాతో పాటు కాంట్రాక్టు కార్మికులకు 5వేలు చెల్లించే విధంగా కృషి చేసిన ఘనత తమయూనియన్‌దేనని కనీసవేతనాల మండలిచైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన కేకే5 గని వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈనెల6న శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్టీయూసీ బెల్లంపల్లి రీజియన్ మహాసభ నిర్వహిస్తున్నామని, ఈ సభలో కార్మిక సంక్షేమానికి పలు తీర్మానాలు చేయనున్నామన్నారు. అంతేకాకుండా అభివృద్ధికి సంబంధించి చర్చిస్తామన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటీకరణ ఉపసంహరించుకునేలా ఒత్తిడిచేస్తామన్నారు. ఈప్రాంతంలో ప్రత్యామ్నాయంపై దృష్టిసారించి ఉపాధిఅవకాశాలు పెంచాలన్నారు. అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ మాజీచైర్మన్ భాగ్యలక్ష్మి ఓదెలు, కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియాఉపాధ్యక్షుడు దేవిభూమయ్య, మిట్ల సూర్యనారాయణ, నరేందర్, హెచ్ఆర్ ప్రసాద్, నెల్లి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి దీక్షను విజయవంతం చేయండి

శ్రీరాంపూర్, అక్టోబరు 5: సింగరేణికి వాస్తవంగా వచ్చిన లాభాలపై కార్మికులకు 33శాతంవాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గోదావరిఖనిలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సంయుక్తంగా నిర్వహించే ఒక్క రోజు దీక్షను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కోరారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే6గనిపై శనివారం ఆయన మాట్లాడారు. వెంటనే కార్మికులకు న్యాయంగా రావాల్సిన వాటాను వారికి ఇప్పించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు వాస్తవ లాభాలు చెల్లించండి

మందమర్రిటౌన్, అక్టోబరు 5: కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వాస్తవ లాభాలు చెల్లించాలని హెచ్ఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి రియాజ్‌అహ్మద్ తెలిపారు. శనివారం ఆయనవిలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం 4700కోట్లు ప్రకటించిందని, దీనిలో 33శాతం కార్మికులకు చెల్లిస్తున్నారని అంటే 1550కోట్లు అని, దీనిని పక్కనపెట్టి 790 కోట్లు చెల్లించడంసరిదన్నారు.ఇప్పటికైనాకార్మికులకు వాస్తవలాభాలను చెల్లించాలన్నారు.

ఏఐటీయూసీ పోరాటం వల్లనే లాభాల వాటా

కాసిపేట, అక్టోబరు 5: ఏఐటీయూసీ పోరాటాలతోనే కార్మికులకు లాభాలవాటా సాధ్యమైందని ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం కాసిపేట 2వగనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. లాభాల వాటాతో కార్మికులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు.

మందమర్రిటౌన్: సింగరేణిలో కార్మికులకు మెరుగైన లాభాల వాటా ఇప్పించడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం మందమర్రిలో ఆయన మాట్లాడుతూ దీపావళికి కూడా రూ.93వేల బోనస్ కార్మికులకు ఇప్పిస్తామన్నారు.

కోల్ ఇండియాలో సత్తా చాటాలి

రెబ్బెన, అక్టోబరు 5: ఉద్యోగక్రీడాకారులు ఉత్తమక్రీడ ప్రతిభతో కోల్‌ఇండియా స్థాయిలో సత్తాచాటాలని బెల్లంపల్లి జీఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం 91వ క్రీడాపోటీల్లో భాగంగా భీమన్నమైదానంలో డిపార్టుమెంటల్ హాకీపోటీలను ప్రారంభించారు. క్రీడాస్ఫూర్తితో ఆటల్లో రాణించాలని సూచించారు. ఏఐటీయూసీఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఎస్‌వోటు జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా పాల్గొన్నారు.

పర్సనల్ విభాగం అధికారులతో సమీక్ష

శ్రీరాంపూర్, అక్టోబరు 5: పర్సనల్ విభాగం అధికారులతో శ్రీరాంపూర్ డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు శనివారం తమ కార్యాలయంలో సమీక్షనిర్వహించారు. ఉద్యోగులసంక్షేమానికి సంక్షేమాధికారులు కృషిచేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు త్వరగాసెటిల్‌మెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో పర్సనల్‌మేనేజర్‌రాజేశ్వర్, డిప్యూటీ పర్సనల్‌మేనేజర్‌రాజేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

కేకే5 గనిపై ఘనంగా హోమయగ్నం

మందమర్రి టౌన్, అక్టోబరు 5: ఏరియాలోని కేకే5గనిపై శనివారం శాంతిహోమం నిర్వహించారు. కార్యక్రమానికి జీఎం దేవేందర్, జీఎం శ్యాంసుందర్ హాజరై ప్రత్యేకపూజలు చేశారు. గనిమేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్రసత్యనారాయణ దంపతులు హోమంనిర్వహించారు. కార్మికకుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నాయి. గనిముఖ ద్వారం వద్ద, లోపల రెండోలెవల్‌లో కుష్మాండబలి పూజ నిర్వహించారు. పూజల్లో ఏఐటీయూసీరాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్యమాజీజడ్పీచైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిఓదెలు, జనక్‌ప్రసాద్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

దండేపల్లి, అక్టోబరు 5: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఛైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. అల్లీపూర్‌లో ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ప్రజలకు రూ.500లకే సబ్సిడీపై అందించే గ్యాస్ సిలిండర్ పత్రాన్ని శనివారం మహిళలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం పైలట్ ప్రాజెక్టు కింద అల్లీపూర్ గ్రామ పంచాయతీని ఎంపిక చేసిందని, ఇంటింటా సర్వే కొనసాగుతుందన్నారు. చిరంజీవి, నర్సయ్య, సతీష్, శ్రీనివాస్, రాంచెందర్ పాల్గొన్నారు.


సబ్సిడీ సిలిండర్ పత్రాన్ని అందజేస్తున్న గిరిజన కార్పొరేషన్ చైర్మన్

బంగారు షాపులో చోరీకి పాల్పడిన మహిళల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 5: జిల్లా కేంద్రంలోని ఓ బంగారు షాపులో చోరీకి పాల్పడిన ముగ్గురు మహిళలను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. గత నెల 30న శ్రీవైష్ణవి జ్యూవెల్లర్స్‌లో భూపాలపల్లి జిల్లా మొగులపల్లి మండలం ఇస్‌సేట్ గ్రామానికి చెందిన మాసు అన్నపూర్ణ, గుడిపాక రాధ, శనిగారం పూలమ్మలు ఆభరణాలు కొనుగోలు చేస్తామని షాపులోకి వచ్చారు. షాపులోని వారి దృష్టి మరల్చి 500 గ్రాముల వెండి ఆభరణాలను దొంగించారని ఆయన తెలిపారు. వీరిపై ఇప్పటికే వరంగల్ మట్టెవాడ, బెల్లంపల్లి వన్‌టౌన్, జమ్మికుంట పోలీస్‌స్టేషన్లలో దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లారన్నారు. కేసు విచారణలో భాగంగా బెల్లంపల్లి కోర్టుకు వచ్చిన వీరు తిరుగు ప్రయాణంలో చోరీకి పాల్పడ్డారని తెలిపారు. షాపు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు వారి వద్ద రూ.45వేల విలువ గల 10 జతల వెండి పట్టగొలుసులను స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. ఎస్సై సనత్‌కుమార్ పాల్గొన్నారు.

ట్యూషన్ల పేరిట ప్రైవేట్ పాఠశాలలో తరగతులు

నస్పూర్, అక్టోబరు 5: నస్పూర్‌లో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ట్యూషన్ల పేరిట తరగతులను నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు అరవింద్ రెడ్డి ఆరోపించారు. నస్పూర్‌లో శనివారం తరగతులు నిర్వహిస్తుంటే చూశామన్నారు. సెలవులు ప్రకటించిన విద్యాశాఖ అధికారుల ఆదేశాలు తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ట్యూషన్ల పేరిట క్లాసులు జరుగుతున్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ

తాండూర్, అక్టోబరు 5: మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో అచ్చలాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు శ్రీవల్లి, ఈశ్వరిలు ప్రతిభ కనబర్చి కాంస్యపతకాలు సాధించినట్లు హెచ్ఎం ఉమాదేవి శనివారం తెలిపారు. విద్యార్థినులను పీడీ సాంబమూర్తి, గ్రామపెద్దలు అభినందించారు.

జన్నారం: రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఇందన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని సహస్ర కాంస్య పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, పీడీ తిరుతిలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 5: బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థి అరవింద్, విశ్వతేజలు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ శనివారం తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భీమిని, అక్టోబరు 5: రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తంగళ్ల బాపు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కమ్యూనిటీ భవనం, చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని, మోడల్ ధోబీఘాట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాగాల రాజన్న, మండల అధ్యక్షుడు ఉయ్యాలరాజన్న, ఉపాధ్యక్షుడు జనగామ ముత్తయ్య, జనగామ మల్లేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

శ్రీరాంపూర్, అక్టోబరు 5: శ్రీరాంపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఉదయ్‌నగర్‌లో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటే సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి, మద్యం, డ్రగ్స్‌కు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఏదైనా సమస్యలుంటే 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి, తదితర సమస్యలపై వివరించారు. సరైన నంబర్ ప్లేట్లు లేని 25 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను సీజ్ చేశారు.

ఓపెన్ డిగ్రీ అడ్మిషన్ గడువు పొడిగింపు

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 5: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందేందుకు గడువు తేదీని ఈ నెల 15వరకు పొడిగించామని డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు అర్హులని, బీఏ, బీకాం, బీఎస్సీ, బీజెడ్‌సీ, బీకాం (జనరల్), బీకాం (కంప్యూటర్స్) కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 7382929719, 7780708354 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 5: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజులను ఈ నెల 17వ తేదీలోగా చెల్లించాలని ప్రిన్సిపాల్ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజులను చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను ఈ నెల 14వ తేదీ నుంచి కళాశాల కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

తాండూర్, అక్టోబరు 5: తాండూర్ గ్రామానికి చెందిన పాయల శంకర్ కూతురు ప్రసన్న హైద్రాబాద్‌లోని మమత మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రసన్నను సన్మానించారు. చిన్నతనంలోనే ప్రసన్న తల్లి మృతి చెందినా పట్టుదలతో చదివి మెడికల్ సీటు సాధించడం అభినందనీయమని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామిలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా బుచ్చన్న

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 5: పట్టణంలోని రాజీవ్‌నగర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ముత్యం బుచ్చన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ బదిలీపై వెళ్లగా బుచ్చన్న జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి మోడల్ స్కూల్ నుంచి బదిలీపై వచ్చారు. ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు శనివారం మూడో రోజు ప్రశాంతంగా జరిగాయని డీఈవో యాదయ్య తెలిపారు. 10వ తరగతి మ్యాథ్స్ పరీక్షకు 211 మందికి 163 మంది హాజరు కాగా 48మంది గైర్హాజరయ్యారని, ఇంటర్ పొలిటికల్ సైన్స్ పరీక్షకు 243 మంది విద్యార్థులకు 191 మంది హాజరు కాగా 52 మంది గైర్హాజరైనట్లు డీఈఓ తెలిపారు.

హెచ్ఐవీపై అవగాహన

హాజీపూర్, అక్టోబరు 5: సమగ్ర ఆరోగ్య ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ముల్కల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో దిశ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. 31 మందికి రక్తపరీక్షలు చేశారు. హెచ్ఐవీ ఎలా వ్యాపిస్తుందో వివరించారు. ఎంఎల్‌హెచ్‌పీ ప్రసన్న, సీహెచ్‌వో జయమేరి, డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ నరేందర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ రాజేందర్, ఏఎన్ఎం ఆదిలక్ష్మీ, ఆశా కార్యకర్త స్నేహ, ఎన్‌జీవో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 5 : మండలంలోని తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోకి ఓపీ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారని, మందులు అందుబాటులో ఉన్నాయా అని తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. అనంతరం బూదాకలాన్ గ్రామంలో హెచ్ఐవీ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎవాంజిలిన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా చేయాలి


కాగజ్‌నగర్‌లో ఎల్ఆర్ఎస్ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

సిర్పూర్(టి), అక్టోబరు 5: ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వేను పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేటలో మూడురోజులుగా నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వేను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణను వివరాలు అడిగి తెలుసుకుని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఏ ఒక్కరూ తప్పిపోకుండా చూడాలన్నారు. ఆయనవెంట డీపీవో భిక్షపతి, సర్వేబృందం అధికారులు సోహెల్ అహ్మద్, కార్యదర్శి రాజు, డీటీ బక్కయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ సర్వేను గడువులోగా పూర్తిచేయాలి..

కాగజ్‌నగర్ టౌన్: ఎల్ఆర్ఎస్ సర్వేను గడువులోగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శనివారం ఎస్పీవోస్‌కాలనీలో నిర్వహించిన సర్వేలో ఆయన మాట్లాడారు. నిర్ధేశించిన సమయంలోపు సర్వేపూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాణి దుర్గావతి జయంతి

బెజ్జూరు, అక్టోబరు 5: మండలకేంద్రంలోని ఆదివాసీభవన్‌లో శనివారం రాణి దుర్గావతి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోండ్వానా రాజ్యాన్ని కాపాడేందుకు మొఘల్ చక్రవర్తి అక్బర్‌తో వీరోచితంగా పోరాడిన ధీరవనిత రాణి దుర్గవతి అని కొనియాడారు. కార్యక్రమంలో ఆదివాసీ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు


అటవీ శాఖ సిబ్బంది ర్యాలీ

కాగజ్‌నగర్, అక్టోబరు 5: జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను శనివారం కాగజ్‌నగర్‌లో అటవీశాఖ ఇన్‌చార్జి రేంజ్ అధికారి శశిధర్ బాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఈసందర్భంగా పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్యప్రాణి సంరక్షణ కోసం అంతా కృషిచేయాలన్నారు.

దహెగాం: మండలంలోని ఖర్జీలోవన్యప్రాణుల జాతీయవారోత్సవాలపై శనివారం అటవీఅధికారి సద్దాం అవగాహనసదస్సు నిర్వహించారు. అడవులను కాపాడుకుంటేనే మానవాళికి, వన్యప్రాణులకు మనుగడ ఉంటుందన్నారు.

వరుణుడు కరుణించాలని పూజలు


పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

బెజ్జూరు, అక్టోబరు 5: మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో శనివారం గ్రామస్థులు, యువకులు వర్షంకోసం ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్, గణపతి, సీతారాముల విగ్రహాలకు 108బిందెలతో జలాభిషేకం చేశారు. సాగుచేసిన పంటలను రక్షించి, పంటలు సంవృద్ధిగా పండాలని కోరుకున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

దహెగాం, అక్టోబరు 5: మండలంలోని హత్తిని గ్రామానికి చెందిన మొర్లె ప్రశాంత్(27) ఈనెల 2న పత్తిచేనులో మందు స్ప్రేచేయడానికి ద్విచక్రవాహనంపై వెళ్తే కిందపడ్డాడు. గాయపడిన ప్రశాంత్ కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం పరిస్థితి విషమించి మృతిచెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. మృతుడి తండ్రి మొర్లె నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

కాగజ్‌నగర్, అక్టోబరు 5: పట్టణంలోని నవ్‌గాం బస్తీలో పేకాట ఆడిన పలువురిపై కేసు నమోదు చేసినట్టు సీఐ శంకరయ్య, ఎస్సై సుధాకర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారం మేరకు నవ్‌గాంబస్తీలో దాడులు నిర్వహించగా, పేకాట ఆడుతున్న మహ్మద్ అనీఫ్, మహ్మద్ లతీఫ్, షేక్ రియాజ్, పరమేశ్వర్, వెంకట స్వామి అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరివద్ద రూ.13700 నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

తరలించడానికి సిద్ధంగా ఉన్న పశువులను పట్టుకున్నరైతులు

దహెగాం మండలంలోని గిరవెల్లి సమీపంలోని ఎర్రవాగులో తరలించడానికి సిద్ధంగా ఉన్న 50 పశువులను శనివారం రాత్రి పట్టుకున్నట్లు రైతులు ఈ దామోదర్, ఆర్ మధుకర్, వెంకటేశ్ తెలిపారు. పశువులను ఒకదానితో మరొకటి తాళ్ల సాయంతో కట్టివేసి ఉన్నట్లు రైతులు తెలిపారు. రైతులు తమ పంట పొలాలకు నీరందించడానికి వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో పశువులు ఎర్రవాగులో కనిపించాయి. దీంతో వారు దహెగాం ఎస్సై రాజుకు సమాచారం అదించారు. ఈ విషయమై దహెగాం ఎస్సై రాజును ఫోన్‌లో సంప్రదించగా పశువులు తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం వచ్చిందని అక్కడికి వెళ్లి పశువులను స్వాధీనపర్చుకుంటామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

బెల్లంపల్లి, అక్టోబరు 5: జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన శనివారం ముగిసింది. జిల్లా కేంద్రం లోని కార్మెల్ పాఠశాలలో డీఈవో యాదయ్య పర్యవేక్షణలో ఐదు రోజు లుగా కొనసాగింది. ఐదు రోజుల్లో మొత్తం 715 మంది అభ్యర్థులకు గాను 663 మంది ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యారు. 52 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలో డీఎస్సీ నియామకంలో ప్రకటించిన 288 పోస్టుల కుగాను 1:3 పద్ధతిలో ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు.

ఫ్యామిలీ కార్డు సర్వే నివేదిక స్పష్టంగా ఉండాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఇలంబర్తి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 5: తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే నివేదిక స్పష్టంగా రూపొందించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రత్యేకాధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో సందేహాలు, పొరపాట్లు ఏమైనా ఉంటే నివృత్తి చేసుకుని స్పష్టమైన నివేదిక రూపొందించాలన్నారు. ఈ నెల9న వివరాలను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నెంబరు కేటాయిస్తామన్నారు. మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 5: వానాకాలం సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, డీఆర్‌డీవో కిషన్, పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావుతో కలిసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, సీఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తీర్మానం చేసి వివరాలను సమర్పించాలన్నారు. కేంద్రంలో 20 టార్పాలిన్‌లు, ఒక మాయిశ్చర్ మీటర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రం తప్పనిసరిగా ఉండాలని, రైతులకు తాగునీరు, నీడ, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొన్న వెంటనే రైతులకు రశీదులు అందించాలని, ట్యాబ్‌లలో ఎంట్రీ చేయాలని సూచించారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 5: విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు శనివారం హైదరాబాద్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

వేతనాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికుల ఆందోళన



ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన పారిశుధ్య కార్మికులు

నెన్నెల, అక్టోబరు 5: వేతనాలు చెల్లించాలని మండలంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికులు శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. నాలుగు నెలలుగా జీతాలు రాక ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు ఇచ్చేదే తక్కువ జీతం కాగా నెలల తరబడి ఇవ్వకపోతే ఎలాగని ప్రశ్నించారు. పండుగ పూట పస్తులు ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో, ఎంపీవోలకు వినతిపత్రాలు అందజేశారు. తోట వెంకటేష్, తలండి శ్రీనివాస్, లింగపెల్లి మనోజ్, రాజేష్, కుమారస్వామి, క్రాంతి పాల్గొన్నారు.

తీరనున్న కష్టాలు

- రూ. 4 కోట్లతో శ్మశానవాటిక నిర్మాణానికి శంకుస్థాపన
- ఇంతకాలం ప్రైవేటు శ్మశానవాటికలోనే అంత్యక్రియలు
- స్థల సేకరణలో గత పాలకుల నిర్లక్ష్యం
- రూ. కోటి వసూలు చేసినా ఫలితం శూన్యం



శ్మశాన వాటికకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు (ఫైల్)

మంచిర్యాల, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో హిందూ శ్మశాన వాటిక నిర్మాణానికి ఎట్టకేలకు లైన్‌క్లియర్ అయింది. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు చొరవతో గోదావరి సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నిర్మాణానికి మార్గం సుగమమైంది. భూదాన్ భూముల్లో ఎకరం విస్తీర్ణంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4 కోట్ల అంచనాతో నిర్మించనున్న శ్మశాన వాటికకు ఈ నెల 3న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు శంకుస్థాపన చేశారు. దహన సంస్కారాల నిర్వహణ, కర్మకాండలు జరుపుకునేందుకు వీలుగా అవసరమైన గదుల నిర్మాణం, నీటి వసతి, తదితర అన్ని హంగులతో నిర్మాణం జరుగనుంది.

స్థల సేకరణకు రూ.కోటి వసూలు

గోదావరి సమీపంలో హిందూ శ్మశాన వాటిక నిర్మించేందుకు అవసరమైన స్థల సేకరణకు గత పాలకులు రూ.కోటి చందాలు వసూలు చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖులు తమ వంతుగా చందాలు అందజేశారు. అలా పోగైన డబ్బులతో రెండు మూడు సంవత్సరాల క్రితం గోదావరిని ఆనుకొని ఎకరం స్థలం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. అయితే అదే సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ స్థలం పూర్తిగా నీటి మునిగింది. దీంతో అక్కడ శ్మశాన వాటిక నిర్మిస్తే ఫలితం ఉండదన్న ఉద్దేశ్యంతో నిర్ణయాన్ని రద్దు చేసు కున్నారు. దీంతో శ్మశాన వాటిక అంశం గాలిలో కలిసి పోగా వసూలైన డబ్బులు వృథా అయ్యాయి. అప్పట్లో ఈ విషయమై పెద్దరాద్ధాంతమే జరిగింది. చందాలు ఇచ్చిన ప్రముఖులు వాటి లెక్కలపై ఆరా తీయడంతో వివాదానికి సైతం దారి తీసింది.

ప్రైవేట్ నిర్మాణమే ఆధారం....

జిల్లా కేంద్రంలో హిందువులు మరణించిన పక్షంలో గోదావరి తీరంలో అంత్యక్రియలు నిర్వహించడం దశాబ్దాల కాలంగా వస్తున్న సాంప్రదాయం. అయినప్పటికీ స్థానికంగా శ్మశాన వాటిక నిర్మించడంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు గోదావరి ఒడ్డున దహన సంస్కారా లు నిర్వహించేవారు. దీంతో పట్టణానికి చెందిన వ్యాపారి గుండా సుధాకర్ నది ఒడ్డున అతనికి చెందిన స్థలంలో ప్రజల సౌకర్యార్థం సొంత ఖర్చులతో శ్మశాన వాటికను నిర్మించారు.

కొంతకాలంగా ప్రజలు ఆ వాటికలో అంత్యక్రియలు జరుపుతున్నారు. అయితే వర్షాకాలంలో గోదావరి ఉప్పొంగినప్పుడల్లా ఆశ్మశాన వాటిక పూర్తిగా నీట మునుగుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి పున రావృతం అవు తుండటంతో సదరు వ్యాపారి గోదావరి రోడ్డులోనే మరో స్థలంలో అంత్యక్రియలు నిర్వ హించుకునేందుకు వెసలుబాటు కల్పించారు. వ్యా పారి చొరవతో ప్రజలకు ఇబ్బందులు తప్పినప్పటికీ మున్సిపాలిటీ పరంగా శ్మశాన వాటిక లేదు. వ్యాపా రి నిర్ణయంతో అంత్యక్రియలకు ఇబ్బందులు తొలగి నప్పటికీ 11 రోజులపాటు కర్మకాండలు జరుపుకు నేందుకు ప్రజలు చెట్లు, పుట్టలను ఆశ్రయించాల్సి వచ్చేది.

వరద ముంపునకు గురికాకుండా..

ప్రస్తుతం భూదాన్ భూముల్లో శ్మశాన వాటికకు శంకుస్థాపన జరిగిన నేపథ్యంలో ప్రజల్లో పలు సం దేహాలు వ్యక్తమవుతు న్నాయి. ఇప్పటికే భూదాన్ భూముల్లో నిర్మించిన మాతా శిశు సంరక్షణ కేంద్రం వర్షాకాలంలో తరుచుగా వరదపోటుకు గురవుతుండగా, మళ్లీ శ్మశాన వాటిక అదే ప్రాంతంలో నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుందా అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి సందేహాలను నివృత్తి చేసేలా ఎంపిక చేసిన స్థలం వరద ముంపునకు గురి కాకుండా చర్యలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రాళ్లవాగు నుంచి మొదలుకొని గోదావరి వరకు ఇరువైపులా కరకట్టల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ.260 కోట్ల అంచనాతో నిర్మించ తల పెట్టిన కరకట్టలకు సంబంధించి గత అసెంబ్లీ సమా వేశాల్లో బడ్జెట్ కేటాయించారు. నిధులు విడుదల కాగానే త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి కరకట్టల నిర్మాణం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నా రు. కరకట్టల నిర్మాణం జరిగితే గోదావరి తీరం వెంట అసలు ముంపు భయం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దహన సంస్కారాలు, కర్మకాండల కోసం దశాబ్దాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

పూలను పూజించే పండుగ బతుకమ్మ



జీఎం కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

మందమర్రిటౌన్, అక్టోబరు 5: పూలను పూజించే పండగ బతుకమ్మ అని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో మాట్లాడారు. బతుకమ్మ పండగతో బంధాలు ముడిపడి ఉన్నాయని, జీవన విధానాన్ని పాటల రూపంలో తెలిపే పండగ బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మ పాటలకు ఎంతో చరిత్ర ఉందని తెలిపారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు జీఎం బహుమతులు అందించారు. ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ ఏరియా ఇన్‌చార్జీ సెక్రెటరీ కంది శ్రీనివాస్, హెచ్‌వో డీలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీని వాస్, లెక్చరర్‌లు రామయ్య పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ శంకర్, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలోని ఏఆర్‌ఎస్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలని ధర్నా



బెల్లంపల్లిలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి, అక్టోబరు 5: నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని శనివారం సీపీఐ పట్టణ సమితి నాయకులు కాంటా చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి రాజమౌళిలు మాట్లాడుతూ ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లితోపాటు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పిన ప్రధాని మోదీ ధరలను నియంత్రించలేదన్నారు. దేశంలో ఉల్లి, వెల్లుల్లి కొరత లేకున్నా దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరగడానికి కారణమవుతున్నారన్నారు. దళారులు, బ్లాక్‌మార్కెట్ దారులపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాలు వారికి కొమ్ము కాస్తున్నాయన్నారు. నిత్యావసరాల ధరలు తగ్గించకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, లక్ష్మీనారాయణ, బియ్యాల ఉపేందర్, రాజేష్, చంద్రమాణిక్యం, అమృత, రాజం పాల్గొన్నారు.

అభివృద్ధిని స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్: మంచిర్యాల అభివృద్ధిని స్వాగతిస్తున్నామని సీపీఐ పట్టణ కార్యదర్శి కలీం దర్‌ఆలీఖాన్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి నిత్యం వేలాది మంది ప్రజలు వస్తుంటారని, వ్యాపార సముదాయాల ఎదుట చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికి వ్యాపారులు వేల రూపాయలకు కిరాయిలకు ఇస్తున్నారన్నారు. రోడ్ల వెంట నడవడానికి కూడా లేకుండా చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మార్కెట్‌లోని ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సెల్లార్లపై కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మహేందర్‌రెడ్డి, వెంకన్న, రాజేశం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ పుస్కూరి వరప్రసాద్‌రావు తండ్రి : స్వర్గీయ వెంకట నర్సింగరావు, నివాసం : హాజీపూర్ గారల ఆదేశానుసారంగా సమస్త ప్రజలకు తెలియజేయునది

క్యాతనపల్లి శివారులోని సర్వే నెం. 111లో విస్తీర్ణం : ఎ. 0-35 గుంటల భూమికి నా క్లయింట్ యజమాని ఇట్టి భూమి నాక్లయింట్‌కు వారసత్వం ద్వారా సంక్రమించినది. కడారి శ్రీనివాస్, 2) మిట్టపెల్లి శ్రీనివాస్, 3) బూర సారంగపాణి మరియు 4) వాసాల రవి అనే వ్యక్తులు నల్ల తీగల పోషం తండ్రి: బాలయ్య అనే వ్యక్తితో కుట్రపన్ని పైన తెల్పిన నా క్లయింట్ భూమిని కాజేయాలని ఉద్దేశ్యంతో సాలిలి పోచడు తండ్రి: సాయిలు అనే వ్యక్తిగా నల్ల తీగల పోచం అలియాస్ సాలిలి పోచడు అనే పేరుతో పైన తెలపిన నా క్లయింట్ భూమికి తప్పుడు "ప్రొటెక్టెడ్ టెనెన్సీ సర్టిఫికేట్" సృష్టించి తద్వారా పై భూమిని పైన తెలిపిన కడారి శ్రీనివాస్ మరియు ఇతరులు వారి పేరున రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. తప్పుడు టెనెన్సీ సర్టిఫికేటట్ రద్దు చేయుటకు మా క్లయింట్ గౌరవ హైకోర్టు, హైదరాబాద్ నందు రిట్ పిటిషన్ W.P.No. 17383 / 2023 ద్వారా కేసు వేయగా గౌరవ హైకోర్టు వారు నల్ల తీగల పోచం అలియాస్ సాలిలి పోచడుకు ఇచ్చిన P.T. సర్టిఫికేట్ పై "స్టేటస్ కో" ఉత్తర్వులు ఇచ్చినారు మరియు ఇట్టి ఉత్తర్వులు ప్రస్తుతానికి కూడా అమలులో కలవు. పైన తెల్పిన నా క్లయింట్ భూమి పై నల్ల తీగల పోచం అలియాస్ సాలిలి పోచడుకు కానీ కడారి శ్రీనివాస్ మరియు ఇతరులకు కానీ ఎలాంటి హక్కులు లేవు, కాని కడారి శ్రీనివాస్ మరియు ఇతరులు మోసపూరితంగా పైన తెలిపిన భూమిని విక్రయించుటకు ప్రయత్నం చేయుచున్నట్లు నా క్లయింట్‌కు తెలియ వచ్చినది.

నా క్లయింట్ యొక్క పై భూమి విషయమై నా క్లయింట్‌కు ప్రమేయం లేకుండా ఇతర వ్యక్తులతో ఎలాంటి క్రయ విక్రయ లావాదేవీలు జరిపినచో అట్టి చట్టారీత్యా చెల్లనేరవనియు మరియు నా క్లయింట్ తీసుకొనే క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు భాద్యులు కాగలరు.

తేది : 05-10-2024

సం/- జి. రాజేష్ గౌడ్, అడ్వకేట్
మంచిర్యాల. సెల్ : 98497 54755

కాకా వెంకటస్వామి సేవలు
మరువలేనివి



వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 5: మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డీఆర్‌డీవో కిషన్‌లతో కలిసి పాల్గొన్నారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెంకటస్వామి 7 సార్లు పార్లమెంట్ సభ్యులుగా, 2 సార్లు శాసనసభ్యులుగా ప్రజలకు సేవలందించారన్నారు. వెంకటస్వామి ట్రస్టు ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

నస్పూర్: మున్సిపాలిటీ ఆవరణలో కాకా వెంకటస్వామి జయంతి నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ళ వేణు, కమిషనర్ చిట్యాల సతీష్, ఆర్‌ఓ శ్రీనివాస్, ఏఈ మధు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కాకా చిత్రపటానికి నివాళులర్పించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐలు మాంతయ్య, చందర్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి జయంతిని హైదరాబాద్‌లో నిర్వహించారు. ట్యాంక్ బండ్‌పై ఉన్న కాకా విగ్రహానికి ఆయన తనయుడు, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మనుమడు వంశీకృష్ణతోపాటు నాయకులు నివాళులర్పించారు. నాయకులు బండి సదానందం యాదవ్, దుర్గం నరేష్, గుడ్ల రమేష్, అబ్దుల్ అజీజ్, పెద్ది రాజన్న రావికంటి వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందమర్రిలో కాకా జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తిరుమల్‌రెడ్డి, కడారి శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, నర్సోజి, కిరణ్‌లు నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పాతబస్టాండ్‌లో కాకా చిత్రపటానికి నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్‌లు నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం నిర్వహించారు. బత్తుల రమేష్, గడ్డం రజిని, నెర్వెట్ల శ్రీనివాస్, కడారి జీవన్, పాల్గొన్నారు.


బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో వెంకటస్వామి జయంతి నిర్వహించారు. ఏఎంసీ వద్ద గల కాకా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. నిరుపేదలకు వంద దుప్పట్లను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బెల్లంపల్లిరూరల్: కాకా వెంకటస్వామి జయంతిని అంకుశం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, మూల శంకర్‌గౌడ్, పాల్గొన్నారు.

తాండూర్: కాకా వెంకటస్వామి జయంతిని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, నాయకులు రవీందర్‌రెడ్డి, మురళీధర్‌రావు, బానయ్య, శంకర్, రత్నాకర్‌రావు, శ్రీను పాల్గొన్నారు.

వేమనపల్లి: నీల్వాయిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. సంతోష్‌కుమార్, వెంకటేశం, రాజన్న, మధు, ముజ్జు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శ్యామ్‌పటేల్ కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెడ్ కానిస్టేబుల్ రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో సఫ్దర్ ఆలీ, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో కాకా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, నాయకులు

చెన్నూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంక టస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. క్యాంపు కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. సూర్యనారాయణ, బాపగౌడ్, రాజమల్లగౌడ్, సుధాకర్‌రెడ్డి, మహేష్ తివారీ, హేమంత్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

ఎర్రగుంటపల్లి, కిష్టంపేట పంచాయతీ కార్యాలయాల్లో వెంకటస్వామి జయంతి నిర్వహించారు. కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడీ టీచర్ పద్మ, నాయకులు రామన్న, తిరుపతి, శేఖర్, బాపు పాల్గొన్నారు.

భీమారం: మండల కేం ద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా జయంతి నిర్వహించారు. మల్టీ పర్పస్ వర్కర్లను శాలువాలతో సన్మానించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాములు, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, దర్శనాల రమేష్, రవి, పున్నంచంద్ పాల్గొన్నారు.

భీమారం(జైపూర్): జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫయోజొద్దీన్, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎస్టీపీపీలో కాకా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈడీ రాజశేఖర్ కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు సింగ్, ప్రసాద్, మదన్‌మోహన్, తుకారాం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలో వెంకటస్వామి జయంతి నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్ వెంకటస్వామి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లంపేట, కోటపల్లి పంచాయతీ కార్యాలయం, జనగామ గ్రామాల్లో కాకా జయంతి నిర్వహించారు.

కన్నెపల్లి: రైతువేదికలో వెంకటస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సింగరావు, రాకేశ్ శర్మ, శ్రీహరిరావు, లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

నెన్నెల: వెంకటస్వామి జయంతిని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో నరేష్, ఏపీఎం విజయలక్ష్మి కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గట్టు మల్లేష్, తోట సుజాతశ్రీనివాస్, చెన్నోజు శంకరయ్య, గట్టు బానేష్, తిరుపతిరెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: కాకా వెంకటస్వామి జయంతిని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భీమిని: వెంకటస్వామి జయంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. నిరుపేదల కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శ్రీనివాస్, జగదీష్ పాల్గొన్నారు.



మంచిర్యాలలో కాకా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, మందమర్రిలో రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా చండీయాగం

హాజీపూర్, అక్టోబరు 5: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుడిపేట 13వ బెటాలియన్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద శనివారం చండీ యాగం నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమాండెంట్ వెంకటరాములు ప్రారంభించారు. కార్యక్రమంలో బెటలియన్ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.